

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## పెంచలకోనలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పూజలు





**పెంచలకోన (రాపూరు), మే 12, ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో సోమవారం నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పూజలు నిర్వహించారు. కోనకు వచ్చిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి బ్రహ్మోత్సవాల సేవా కమిటీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డిలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన శ్రీ పెనుశిల లక్ష్మీ నరిసింహ స్వామి వారికి, శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారికి, శ్రీ అంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఆస్థాన మండపంలో ఆలయ అర్చక స్వాములు ఆయనకు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు ఆందజేశారు. సేవా కమిటీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి ఎంపీకి స్వామి వారి కండువా వేసి సత్కరించి, స్వామి వారి ప్రసాదాలను ఆందజేశారు. ఎంపీ వెంట నెల్లూరు కార్పోరేషన్ డిప్యూటీ కమీషన్ రూప్‌కుమార్ యాదవ్, కాటంరెడ్డి రవీంధ్రా రెడ్డి తదితరులున్నారు.

**ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఎమ్మెల్యే కురుగోండ్ల సత్కారం** కోనలో స్వామి వారి బ్రహ్మోత్సవాలలో స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చిన నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ శాలువా కప్పి సత్కరించారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, మే 12, ప్రభాతవార్త** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి సోమవారం సాయంత్రానికి 0 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 49.250టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 50, ఎన్ఎఫ్‌సికి 100, పెన్నా డెల్టాకు 5030, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 96.177మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## నిర్దిష్ట గడువులోగా సమస్యలను పరిష్కరించాలి

### - ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 387 అర్జీలు
### - జిల్లా కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, మే 12, ప్రభాతవార్త** ప్రజలు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిపివో శ్రీధర్‌రెడ్డి, జడ్పీ సిఇవో విద్యారమ, డ్వామా పీడీ గంగాభవాని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రతి అర్జీని కూడా క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలు సంతృప్తి చెందేలా నిర్దిష్ట గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపించాలని, పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు వివరించాలన్నారు.

**అర్జీదారులకు మంచినీరు, భోజన వసతి ఏర్పాట్లపై విశేష స్పందన** ప్రతిసోమవారం సుదూర ప్రాంతాల నుంచి కలెక్టరేట్‌కు వస్తున్న అర్జీదారులకు మధ్యాహ్నం భోజన సౌకర్యం కల్పించడం పట్ల విశేష స్పందన లభిస్తోంది. ఎండ తీవ్రత దృష్ట్యా సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన అర్జీదారులకు మంచినీరు, భోజన సదుపాయాలు ఊరటనిచ్చాయి. దీంతో అర్జీదారులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

**ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 387 అర్జీలు** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 387 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 131, మున్సిపల్‌శాఖకు సంబంధించి 42, సర్వేకు 35, పంచాయతీరాజ్ శాఖకు 29, పోలీసుశాఖకు 62, సివిల్ సప్లయిస్‌కు విభాగానికి సంబంధించి 7 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులందరూ దరఖాస్తు చేసుకోండి

- కమిషనర్ వై ఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్,మే 12 ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అర్హులైన లబ్ధిదారులందరికీ కొత్త రేషన్ కార్డులను స్థానిక వార్డు సచివాలయాల ద్వారా మంజూరు చేస్తున్నామని, రేషన్ కార్డులో మార్పులు, చేర్పులు ఉన్నవారు సంబంధిత సచివాలయాల్లో సంప్రదించాలని కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో కమిషనర్ వై.ఓ నందన్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నూతనంగా వివాహమైన వారు రేషన్ కార్డుల దరఖాస్తు కోసం వివాహ ధ్రువీకరణ పత్రాన్ని కూడా సమర్పించాలని, పూర్తి వివరాలకోసం సంబంధిత సచివాలయ కార్యదర్శులను సంప్రదించాలని సూచించారు. పి.ఎమ్.ఈ.వై 2 పథకం ద్వారా నూతనంగా లబ్ధిదారులకు టిడ్కో గృహాలను మంజూరు చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా నివేశన స్థలాల కోసం వార్డు సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని, వారి అర్హతను బట్టి ఇంటి స్థలాలను మంజూరు చేస్తామని కమిషనర్ తెలిపారు. నగర వ్యాప్తంగా మైనర్, మేజర్ డ్రైను కాలువలలో సిల్ట్ తొలగింపు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టామని, డ్రైను కాలువలను ఆక్రమిస్తూ నిర్మించిన మెట్లు, ర్యాంపులను తప్పనిసరిగా తొలగిస్తామని కమిషనర్ తెలిపారు. భూగర్భ డ్రైన్ పనులు పూర్తయిన అన్ని ప్రాంతాలలో తప్పనిసరిగా అన్ని గృహాలను అనుసంధానం చేస్తూ కనెక్షన్లను కేవలం ఒక్క రూపాయికే అందిస్తున్నామని, ప్రతి గృహానికి భూగర్భ డ్రైను కనెక్షన్ తీసుకోవాలని కమిషనర్ సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇంజనీరింగ్-8, హౌసింగ్-21, టౌన్ ప్లానింగ్-10, అడ్మినిస్ట్రేషన్-1, మొత్తం 40 విజ్ఞప్తులను అందుకున్నామని, నిర్దేశించిన గడువు లోపు పరిష్కరించేందుకు సంబంధిత విభాగం చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, సెక్రటరీ శ్రీలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషగిరిరావు పాల్గొన్నారు.

## బీదను సన్మానించాన మెట్టుకూరు




**నెల్లూరు, మే 12, ప్రభాతవార్త - వైద్యం** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, శాసన మండలి సభ్యులు, మాజీ టీడీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్రని నగరంలోని నగరంలోని మాగుంట లేఅవుట్‌లో ఉన్న రవిచంద్ర నివాసంలో నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్‌గా ఇటీవల నియమితులైన మెట్టుకూరు ధనుంజయ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశాడు. సందర్భంగా బీదను శాలువాతో మెట్టుకూరు ధనుంజయరెడ్డి సన్మానించారు. అనంతరం మెట్టుకూరికి రవిచంద్ర శుభాకాంక్షలు తెలియజేశాడు.

## రెడ్డిపాళెం అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే



**బుచ్చి మే 12 ప్రభాతవార్త** కోవూరు నియోజకర్గంలో బూత్ నెంబర్-1 అయిన రెడ్డిపాళెం (మునులపూడి ) ఉహించిన విధంగా నాకు మెజార్టీ 90 ఓట్లు వచ్చాయి. నాపైన అభిమానంతో నాకు ఓట్లు వేసిన రెడ్డిపాళెం ప్రజల రుణం తీర్చుకుంటానని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రెడ్డిపాళెం పంచాయితీలో సిమెంట్ రోడ్డు ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడుతు రెడ్డిపాళెం నాయకులు ఎప్పుడు నాదగ్గరకు వచ్చినా గ్రామంలో సమస్యలు పరిష్కరించమని వస్తారు తప్ప, వ్యక్తి గత పనులకు ఎప్పుడు రాలేదని వారి మంచి మనస్సును అభినందిస్తున్నానని అన్నారు. రెడ్డిపాళెం నాయకులు కోరిన విధంగా పైడేరు ఎస్కేప్ చానల్‌పైన బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరలో మంజూరు చేయించే విధంగా కృషి చేస్తానని ఆమె తెలిపారు. అలాగే ఇక్కడ పొలాలకు 1-బి సమస్య ఉంది దానిని కూడా జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళతానని హామి ఇచ్చారు. రెడ్డిపాళెంలో డ్రైనేజిలు లేవు ఈ సారి నేను గ్రామానికి వచ్చే సరికల్లా గ్రామంలో డ్రైనేజిలు కట్టించి వస్తానని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధి, సంక్షేమం సమపాళ్ళలో చేసుకుంటు వెళుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని పనులు ఒక్కొక్కటి మంజూరు చేస్తు వెళుతారని ఆమె స్పష్టం చేశారు.

**ప్రజలందరు సోలార్ విద్యుత్‌పై మొగ్గు చూపించాలని అన్నారు.గత ప్రభుత్వం హాయంలో కాంట్రాక్టర్ల అప్పట్లో ఎమ్మెల్యేకి** ముడుపులు ఇచ్చారు.పనులు కాలేదు. కాంట్రాక్టర్లు నష్టపోయా రు. అవన్ని నేను సర్దుబాటు చేస్తు ముందుకు వెళుతున్నాని అన్నారు. నాపైన వేమిరెడ్డి ప్రభాకంరెడ్డిపైన అభిమానంతో మంచి మెజర్టీ తీసుకొని వచ్చిన రెడ్డిపాళెంను మరిచిపోనని అన్నారు. తెలుగుదేశం పార్టీ పేద ప్రజల పార్టీ అని పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు అందుతాయని అన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు వంశీకృష్ణారెడ్డి, బత్తులహరికృష్ణా, తహ సిల్దారు అంబటి వెంకటేశ్వ ర్లు, ఎంపిడిఒ శ్రీహరి, నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మైనార్టీ నాయకురాలు షేక్. ఫర్వీనా, షేక్.షబ్బీర్, ట్రాన్స్‌కో ఏఇ శ్రీనివాసులు, ఇరిగేషన్ ఏఇ ప్రసాద్, రెడ్డిపాళెం నాయకులు, బిజెపి,జనసేన నాయకులు పాల్గోన్నారు.



## ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికని రవిచంద్రకి అందించిన గిరిధర్



**నెల్లూరు, మే 12, ప్రభాతవార్త-వైద్యం** అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శాసనమండలి సభ్యుడు నెల్లూరు జిల్లా టీడీపీ మాజీ జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్రకి టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో చేపట్టిన ప్రారంభ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఆహ్వాన పత్రికను అందజేశాడు. ఈనెల 15న 339 అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకి రావాలని రవిచంద్రని కోరాడు. కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇన్‌ఛార్జీ షంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.


## ఎంపీ వేమిరెడ్డి దంపతులను కలిసిన మెట్టుకూరు ధనుంజయ రెడ్డి



**నెల్లూరు రూరల్, మే 12, ప్రభాతవార్త** నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులను డిసిసిబి ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం నెల్లూరులోని విపిఆర్ నివాసానికి వచ్చిన ధనంజయ రెడ్డి ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి దంపతులను శాలువాతో సత్కరించారు. డిసిసిబి పదవి రావడంపై వేమిరెడ్డి దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులు, ధనుంజయరెడ్డికు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎంపీతో భేటీ అయ్యి వివిధ అంశాలపై చర్చించారు.

## ఈతకు వెళ్ళి ఇద్దరు విద్యార్థులు గల్లంతు





**సంగం మే 12 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని కనిగిరి రిజర్వాయర్ ప్రధాన కాలువలో ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు గల్లంతైయ్యారు.విషయం తెలిసి సిఐ వేమారెడ్డి,ఎస్ఐ రాజేష్ తమ సిబ్బందితో కలిసి గాలింపు చర్యలు చేపట్టారు. గల్లంతైన ఇద్దరు చిన్నారులు కోవూరు మండలం చిన్నపడుగుపాడు ఎన్‌టిఎస్ సమీపంలో నివాసం ఉంటున్న బందా గోవిందయ్య, శేషమ్మ, బెలుదారి పనిచేస్తు జీవనం సాగిస్తు కుమారులను చదించుకుంటున్నారు. ఈ ఇద్దరు పిల్లలు అమ్మమ్మవాళ్ళ ఊరు అయిన సంగంకు వెళ్ళి గల్లంతైయ్యారు. పెద్ద కుమారుడు వెంకట చందు 10 వ తరగతికి వస్తాడు. చిన్నకొడుకు వెంకట నందకిషోర్ 8 వ తరగతికి వస్తాడని బందువులు తెలిపారు. ఈ సంఘటనతో సంఘటనా స్దలం వద్ద బందువులు రోదనలు మిన్నంటాయి.

## కోనలో వైభవంగా నృసింహుని తిరుకళ్యాణమహోత్సవం

: పట్టువస్త్రాలను సమర్పించిన టిటిడి దేవస్థానం





**పెంచలకోన(రాపూరు),మే12ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారికి నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో బాగంగా సోమవారం స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం శ్రీపెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి, శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారికి, శ్రీ అంజనేయ స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఉదయం 9 గంటలకు స్వామి ఆరి ఆస్ధానమండపంలో పల్లకిలో స్వామి,అమ్మవార్లను వుంచి ఉభయకర్తలు పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి,వారిని ఉభయ దేవేరులతో పల్లకీలో తీసుకోని వచ్చి స్వామి వారి కళ్యాణ మండపంలో వుంచారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం వారు స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు. స్వామి వారికి కళ్యాణ తలంబ్రాలను ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ,ఆలయ సేవా కమిటీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డిలు ఆందజేశారు. అనంతరం స్వామి వారి కళ్యాణ మండపంలో స్వామి,అమ్మవార్ల కళ్యాణాన్ని ఆలయ ఆర్చక స్వామలు వేదమంత్రోచ్ఛరణలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణ విశిష్టతను,స్వామి,అమ్మ వారి గోత్రాలను, గుంటూరుకు చెందిన పుల్లాభట్ల వెంకటేశ్వర్లు చక్కగా భక్తులకు ఆర్ధమయ్యే రీతిలో వివరించారు. అనంతం స్వామి అమ్మవార్లకు తలంబ్రాలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ,సింధు దంపతులు, సేవా కమిటీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి,అనిత దంపతులు, ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ,దేవాదాయ శాఖ ఇఒ నూతలపాటి శ్రీధర్ నాయుడు,గోనుపల్లి సర్పంచ్ గోతాటి నారాయణమ్మ, సేవా కమిటీ సభ్యులు రంగినేని వెంకటరమణయ్య, పీర్ల సోమయ్య, బొట్టా హాజరత్ నాయుడు, తోట క్రిష్ణయ్య, శ్రీశైలం భార్గవ రామ్, కిన్నెర నరసింహా రావు,పెమ్మసాని సుగుణమ్మ,మోమిడి నరసింహులు, బోగులు బాస్కర రెడ్డి, బోతల శివ నాగేశ్వర రావు,దాసరి బాస్కర నాయుడు, యం.నవక్రిష్ణ చౌదరి, ఈతముక్కల యోగేశ్వర రావు తదితరులు వున్నారు.స్వామి వారి పూజా, కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామిల ఆధ్వర్యంలో తిరుమల వేదపాఠశాల పంచరాత్ర ఆగమ పండితులు రామానుజాచార్యులు పర్యవేక్షణలో అర్చక స్వాములు గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోద్ స్వామి,మోక్షజ్ఞ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.కళ్యాణ మహోత్సవ ఉభయకర్తలుగా రామకూరు గ్రామానికి చెందిన పల్లంరెడ్డి కోటేశ్వర రెడ్డి, పల్లరెడ్డి పర్వతమ్మ, పెనుబర్తి గ్రామానికి చెందిన బండి రాఘవ రెడ్డి,జయలక్ష్మీ, బండి పెంచలనరసా రెడ్డి, అనంతలక్ష్మీ, బండి తిరిపాల్ రెడ్డి,తేజా దంపతులు వ్యవహరించారు. స్వామి వారి కళ్యాణోత్సవం వద్ద ఎటువంటి తోపులాటలు జరగకుండా ఆత్మకూరు డిఎస్పీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో రాపూరు సిఐ సత్యనారాయణ పర్యవేక్షణలో రాపూరు,సైదాపురం, కలువాయి ఎస్ఐలు వెంకట రాజేష్, కాంతి కుమార్,లతో పాటు ఆత్మకూరు డివిజన్‌లోని పలువురు పోలిసు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు నిర్వహించారు. స్వామి వారి కళ్యాణం సందర్భంగా పలువురు సామూహిక వివాహాలను చేసుకున్నారు.

**రూ.1,65,504 కళ్యాణ చదివింపులు** స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్వామి అమ్మవార్లకు భక్తులు చదివింపులు రూపేణా రూ. 1,65,504 ఇచ్చినట్లు ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి తెలిపారు.

## ఐకమత్యంగా ఉండండి.. గ్రామాభివృద్ధికి పాటుపడండి



**ఇందుకూరుపేట, మే 12, ప్రభాతవార్త** ఐకమత్యంగా ఉండి, గ్రామాభివృద్ధికి తోడ్పడండని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. మండలంలోని పున్నూరు గ్రామంలో సోమవారం నెల్లూరు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొన్నెబోయిన చెంచు కిషోర్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన వీపీఆర్ ఫౌండేషన్ చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ఆమె పరిశీలించారు. పున్నూరు గ్రామాభివృద్ధి కోసం చేయాల్సిన పనుల గురించి ఆమె స్థానిక నాయకులతో చర్చించారు. పున్నూరు గ్రామంలో నిరుపయోగంగా ఉన్న దొరువును స్థానిక అవసరాల కోసం వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా అభివృద్ధి చేసి గ్రామ పంచాయతీకి స్వాధీనం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ పున్నూరు- లేబూరు గ్రామస్తులు అభ్యర్ధన మేరకు అధ్వాన్నంగా ఉన్న లింకు రోడ్డును అత్యవసర అవసరాల కోసం దాదాపు 5 లక్షలు వెచ్చించి వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా తాత్కాలికంగా నిర్మించామన్నారు. ఎంపీ లాడ్స్ ద్వారా కానీ లేదా పంచాయతీ రాజ్ నిధులు ద్వారా కానీ త్వరలోనే లేబూరు పున్నూరు రోడ్డును పూర్తి స్థాయిలో వేయడమే కాకుండా కల్వర్టు నిర్మాణం కూడా చేపట్టి వాహన రాకపోకలకు ఆటంకం లేకుండా చేస్తానన్నారు. వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా పున్నూరు - మూలపాడు వాసులు స్మశానం కోసం కొన్న భూమిని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ నిధుల మంజూరు చేయిస్తానన్నారు. పున్నూరు, ఉపాధి హామీ పథకంలో భాగంగా ఆమె టెంకాయ మొక్కలను నాటి టెంకాయ చెట్లు పెంచే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. 4 సంవత్సరాల తరువాత కొబ్బరిచెట్ల ద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రామ అవసరాల కోసం వినియోగించుకునే వెసులుబాటు కల్పిస్తామన్నారు. గ్రామ నాయకులు స్థానిక సమస్యలపై అవగాహన పెంచుకుంటేనే రాజకీయంగా మనుగడ సాధించగలరని సూచించారు. విభేధాలను పక్కన పెట్టి గ్రామాభివృద్ధికి పాటు పడవలసిందిగా ఆమె స్థానిక నాయకులకు హితోపదేశం చేశారు. అనుమతి లేకుండా గ్రావెల్ తవ్వకాలు చేస్తే సహించేది లేదన్నారు. ఇసుక, గ్రావెల్ అధికారుల అనుమతితో పగలు మాత్రమే తోలుకోవాలని ఆమె సూచించారు. అవినీతి, అక్రమాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదన్నారు. తన ఎన్నికల నినాదమైన అవినీతి రహిత కోవూరుకు తూట్లు పొడిచి తనకు చెడ్డ పేరు తేవద్దని నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, రావెళ్ల వీరేంద్ర నాయుడు రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, పీఎల్ రావు, అవ్వారు ఏడుకొండలు, బొద్దుకూరు సుధాకర్, చిట్టిబోయిన వేణు తదితరులు పాల్గొన్నారు.

## క్లైమ్‌ల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి



**కోవూరు, మే 12 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించి నూతనంగా ఓటు నమోదు, మార్పులు, చేర్పులు, తదితర క్లైమ్‌లపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని తహసీల్దార్‌లు నిర్మలానంద బాబా, వెంకటేశ్వర్లు తెలిపారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం రాజకీయ పార్టీ ప్రతినిధులతో ప్రత్యేక సైమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పటికప్పుడు వచ్చిన క్లైమ్‌లను నిశితంగా పరిశీలించి సంబంధిత బీఎల్‌వోలు నమోదు చేస్తూనే ఉన్నారన్నారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు కూడా నూతనంగా ఓటర్లను చేర్పిండంలోనూ, మృతిచెందిన ఓటర్లను తొలగించడంలో వారు కూడా సహకరించాలన్నారు. ప్రస్తుతం మార్పులు, చేర్పులు, తొలగింపులకు అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ రవి, సీనియర్ అసిస్టెంట్ సుధా, కూటమి పార్టీ ప్రతినిధులు నాటకరాణి వెంకట్, పోలిశెట్టి సుబ్బారావు,అల్తాఫ్, సీపీఐ నాయకులు శేషయ్య, తదితరులు ఉన్నారు.

## వైభవంగా నర్సుల దినోత్సవ వేడుకలు





**కోవూరు, మే 12 ప్రభాతవార్త :** కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్లారెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ సేవా రంగంలో ఫ్లారెన్స్ నైటింగేల్ చేసిన సేవలు నిరుపమానం అని, అటువంటి వారిని ప్రస్తుతం నర్సులుగా భాధ్యతలు చేపట్టిన వారు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా కొవ్వొత్తులు చేపట్టి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఫ్లారెన్స్ నైటింగేల్ జయంతి సందర్భంగా భారీస్థాయిలో కేక్ ఏర్పాటు చేసుకుని కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీబీ, క్షయ నివారణ అధికారి డాక్టర్ ఖాదర్‌వలి, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లీలావతి, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు సైకిలజిస్ట్ డాక్టర్ నరసింహమూర్తి, హెడ్ నర్సు ప్రసూన లత, ఫార్మాసిస్ట్ నరసింహులు, ఆస్పత్రి వైద్యులు, నర్సులు , సిబ్బంది ఉన్నారు.

## సబ్సీడీ దాణాను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, మే 12 ప్రభాతవార్త :** పశు సంవర్ధక శాఖ ద్వారా రైతులకు సబ్సిడీతో పశు దాణా అందజేయడం జరుగుతుందని, దీనిని రైతులు పూర్తిస్తాయిలో సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య తెలిపారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాలలో సోమవారం 50 శాతం సబ్సిడీతో పశువుల దాణాను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు పశు సంవర్ధక శాఖ సబ్ డివిజన్ పరిధిలోని కోవూరుకు 7 టన్నులు, విడవలూరుకు 6 టన్నులు దాణా వచ్చిందన్నారు. ప్రభుత్వం ఈ దాణా పంపిణీ విషయంలో నిర్ధిష్టమైన విధి విధానాలను ఏర్పాటు చేసిందన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగి పాడి పశువులు కలిగిన అర్హులైన పశు పోషకులకు దాణాను ఒక్కో రైతుకు 150 కేజీలు, 50 శాతం సబ్సిడీతో అందజేయడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పాడి కరైతులు తమ ఆధార్, మొబైల్, వైట్ రేషన్ కార్డు, కులం, కేటగిరి కలిగిన పశువులతో సహా నిర్ణీత ప్రొఫార్మాలో తయారు చేసి ఈ దాణాను పొందాలన్నారు. ఈ పంపిణీ చేసే ప్రక్రియలో సంబంధిత పశు వైద్యులు అనర్హులకు ఇచ్చినట్లు తేలితే వారిపై శాఖపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీఏఏ సజ్జాద్, పాడి రైతులు ఉన్నారు.

## ల్యాబ్ సేవలు మరింత విస్తృతం చేయాలి



**కోవూరు, మే 12 ప్రభాతవార్త :** సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సంబంధించి ల్యాబ్ సేవలు మరింత విస్తృతం చేసేలా ల్యాబ్ టెక్నీషియన్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా క్షయ, ఎయిడ్స్ నివారణ అధికారి డాక్టర్ ఖాదర్‌వలి తెలిపారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ల్యాబ్‌ను సోమవారం ఆయన పరిశీలించి ల్యాబ్‌లో పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా రికార్డు నిర్వహణలో నిర్లక్ష్యం చూపకుండా ఎప్పటికప్పుడు వాటిని అప్‌డేట్ చేసేలా ల్యాబ్ టెక్నీషియన్లు తగు చొరవ తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం నిర్దేశించిన వేళలు పాటిస్తూ తమకు కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని ఈసందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యమ్రంలో ఆస్పత్రి వైద్యులు ఉన్నారు.

## వేసవి విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, మే 12 ప్రభాతవార్త :** ఈ వేసవి సెలవుల్లో పిల్లలకు సంబంధించి విజ్ఞానాన్ని మరింత మెరుగుపరచేందుకు గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన వేసవి విజ్ఞాన శిబిరాలను వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని లైబ్రేరియన్ సురేంద్రరెడ్డి, అన్నారు. కోవూరులోని శాఖా గ్రంథాలయంలో సోమవారం విద్యార్థులకు క్విజ్ పోటీలు , డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి శిబిరాల వలన విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి విద్యార్థి ఈ శిబిరాలను తమకు అవసరమయ్యే రీతిలో మలుచుకోవాలన్నారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్‌లు పి. రంగారెడ్డి, పిల్లలకు పలు విషయాలపై అవగాహన కల్పించారు.

## హాస్టల్‌లో దోమల నివారణకు చర్యలు



**చేజర్ల మే 12 ప్రభాతవార్త :** చేజర్ల ప్రభుత్వ బాలుర వసతి గృహం నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారం చేజర్ల ప్రాధమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సోమవారం దోమల నివారణకు మాలాతిన్ స్ప్రే చేయడం జరిగింది.సిహెచ్ ఒ చంద్రయ్య ఆద్వ ర్యంలో దోమల నివారణకు స్ప్రేయింగ్‌కి చర్యలు చేపట్టారు.మలేరియా వ్యాధిని అరికట్టేందుకు విద్యార్డులు నిద్రించే గదులలో బాత్‌రూంలలో మరియు అన్ని వసతి గృహంలో చర్యలు చేపట్టారు. ఈకార్యక్రమంలో ఏఎన్‌ఎం ప్రమీలా,ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు జ్ఞానోదయం గ్రంథాలయం



**కొడవలూరు, మే 12, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఉన్న గ్రంథాలయంలో విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరం లైబ్రేరియన్ రాజేశ్వరి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తక పఠనం, పుస్తకాలు, ఇండోర్ గేమ్స్ ముఖ్యాంశాలపై వివరించి తెలిపారు. గ్రంథాలయంలో డీఎస్సీ కొరకు కావలసిన పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో ఉన్నాయని ఈ అవకాశాన్ని ఉపయో గించు కోవాలని తద్వారా ప్రతి విద్యార్థిని విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించేందుకు తోడ్పడుతుందని ఆమె తెలిపారు.

## అర్హులైన పెన్షన్లు దారులను గుర్తించాలి

**కొడవలూరు, మే 12, ప్రభాతవార్త :** మండలం రామాపురం గ్రామంలో కొంతమంది వ్యక్తులు వికలాంగుల పేరుతో ప్రభుత్వ అధికారుల వద్ద పత్రాలు పొంది తద్వారా సర్టిఫికెట్ డాక్టర్ ద్వారా పొంది పెన్షన్లు పొందడం జరుగుతుందని రామాపురం గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. జిల్లా అధికారులు నిజమైన అర్హులను గుర్తించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి అర్హులైన వారికి పెన్షన్లు మంజూరు చేయవలసిందిగా రామాపురం గ్రామస్తులు కోరుతున్నారు. ఈ సమస్య పట్ల ఎంపీడీవో సుబ్బారావును వివరణ కోరగా పూర్తి పరిశీలన చేసి చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.

## వాకాటి చంద్రవదన భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**కావలి, మే12 ప్రభాతవార్త :** బిజెపి నాయకులు వాకాటి నారాయణరెడ్డి చిన్నమ్మ వాకాటి చంద్రవదన మృతిచెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి సోమవారం సూళ్లూరుపేట నియోజకవర్గం చేనిగుంటలోని వారి నివాసానికివెళ్లారు. ఆమె భౌతికకాయాన్ని సందర్శించారు. పూలమాల ఉంచి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢసానుభూతిని తెలిపారు. అనంతరం జరిగిన అంత్యక్రియల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీకొని యువకుడి మృతి

**నెల్లూరు క్రైమ్, మే 12, ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ ఢీకొనడంతో యువకుడు మృతి చెందాడు. నార్త్ ట్రాఫిక్ పోలీసుల కథనం మేరకు కోవూరు పట్టణ పరిధిలోని చుండుగుంట ప్రాంతానికి చెందిన నల్లబోతు సాయి వెంకట ప్రతాప్ (26) నగరంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నారు. సోమవారం విధుల్లో చేరేందుకు తన స్కూటీపై ఆత్మకూరు బస్టాండ్ ఫ్లైఓవర్ వంతెన పై వెళుతుండగా వెనక నుండి వచ్చిన ట్రాక్టర్ అతివేగంతో వెళ్తున్న క్రమంలో ట్రాక్టర్ ట్రాలీ స్కూటీని ఢీకొనింది. కింద పడిపోయిన ప్రతాప్ ట్రాలీ చక్రాల కింద చిక్కుకుపోయాడు. ట్రాక్టర్ డ్రైవర్ అతివేగంతో వెళుతుండడంతో చక్రాల కింద నలిగిన ప్రతాప్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. ట్రాక్టర్ వదిలి డ్రైవర్ పరారయ్యాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు నార్త్ ట్రాఫిక్ సిఐ రామకృష్ణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఘనంగా గౌతమ బుద్ధుని జయంతి వేడుకలు



**కలువాయి మే 12 ప్రభాతవార్త :** గౌతమ బుద్ధుని జయంతి సందర్భంగా సోమవారం స్ధానిక ఏడిపిఎస్ కార్యాలయం నందు నాయకుల ఆద్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఏడిపిఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిజమాల ప్రసాద్ మాట్లాడుతు అల్లకల్లోల ప్రపంచానికి శాంతిని ప్రసాదించింది,బుద్దధర్మం మాత్రమనేనని ఆయన అన్నారు. భయ రహితమైన మానవ జీవితానికి అవసరమైన బోధనలు బౌద్ధ ధర్మంలో అనేకంగా ఉన్నాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గౌతమ బుద్ధుని చిత్రపటానికి పూలమాలలు వేశారు.ఈకార్యక్రమంలో మండల నాయకులు రేవూరు శ్రీనివాసులు, డిటిఎ నాయకులు, పెంచలరావు, శేఖర్, సురేష్, విశ్రాంత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విచ్చలవిడిగా బెల్ట్‌షాపులు
## ఎంఆర్‌పి కన్నా 10 రూపాయాలు ఎక్కువ



**సీతారామపురం మే 12 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని వైన్‌షాపుల పాలిట వరంగాగ్రామగ్రామన వెలసిన బెల్ట్‌షాపులు.ప్రభుత్వ నిర్ణయించిన ధరకంటే పదిరూపాయాలు అదనం గావసూలు చేస్తున్నారు.బెల్ట్‌షాపులు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. బెల్ట్‌షాపులలో అదనంగా తీసుకొని విచ్చలవిడిగా ఎంత కాలంటే అంత మద్యం బాటిళ్ళపై వైన్‌షాపుల సిబ్బందిపై సర్వత్రా విమర్శలు చేస్తున్నారు.తక్కువ రేటుకు నాణ్యమైన మద్యం త్రాగ వచ్చునని ఆశపడే ప్రజలకు వైన్‌షాపులు నిర్వాహకులు గండి కొడుతున్నారు.మద్యం డిపో నుండి వచ్చిన తక్కువ రేటు మద్యం వచ్చినట్లుగా అధికరేట్లుకు బెల్ట్‌షాపులకు తరలించడం తోగత ప్రభుత్వం లాగే పూటకో బ్రాండ్ దొరకే పరిస్థితి నెలకొంది.ప్రతి పంచాయితీలో విచ్చల విడిగా బెల్ట్‌షాపులు నిర్వహిస్తు బెల్ట్‌షాపుల నిర్వాహకుల జేబులు నింపుకుంటున్నారు.ఇవ్వన్ని ఎక్సైజ్ సిబ్బందికి తెలిసినా మామ్ముళ్ళ మత్తులో మునిగిపోయి బెల్ట్‌షాపుల వైపు,వైన్‌షాపులలో జరిగి అక్రమలాను కనీసం చర్యలు చేపట్టడం లేదని మందుబాబులు విమర్శిస్తున్నారు. గ్రామాలలో విచ్చలవిడిగా వైన్‌షాపుల నిర్వాహకుల సహకారంతోనే గ్రామాలలో బెల్ట్ దుకాణాలు పుట్టుకోచ్చి మద్యం ఏరులై పారుతుందని గ్రామాలలోని మహిళలు ఆందోళ న చెందుతున్నారు.ఈవిషయమై ఎక్సైజ్ అధికారులను వివరణ కోరడానికి ప్రయత్నించగా అందుబాటులో కి రాలేదు.

## రూరల్ వైసిపి నాయకులు టిడిపిలో చేరిక



**నెల్లూరు రూరల్, మే 12, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 1వ డివిజన్, నవలాకులతోటకు చెందిన వైసీపీ నాయకులు ఒట్ల పురుషోత్తం, చింతా సుబ్రహ్మణ్యం, వినుకొండ గోవింద రావు, పావేటి బాల చిన్నయ్య, దార్ల వెంకట రత్నం, బి. వెంకటేష్, వారి మిత్రబృందం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అందరం కలసి పనిచేద్దాం. అందరికి ఎమ్మెల్యే ఆహ్వానం పలికిన నాకు ఓటు వేయనివారు, నాకు వ్యతిరేకంగా చేసినవాళ్లకు కూడా మీకు ఏమైనా సమస్యలు ఉంటే మీరు స్వేచ్ఛగా రండి. నా చేతిలో ఉంటే చేసేదానికి మీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. నా దృష్టిలో కార్యకర్త బాగుంటే ఆ నాయకుడు బాగుంటాడు. ఆ పార్టీ బాగుంటుందని మనసా వాచా నమ్ముతానన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టం చేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటావని తెలిపారు. గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 26 డివిజన్లు కార్పొరేటర్లు, 18 గ్రామాల సర్పంచ్‌లు, 12 ఎంపీటీసీలు, ఒక జడ్పీటీసీ ఏ విధంగా గెలిచామో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా 26 డివిజన్ల కార్పొరేటర్లు, 18 గ్రామాల సర్పంచ్‌లు, 12 ఎంపీటీసీలు, ఒక జడ్పీటీసీ గెలిచి, ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ,యువ నాయకుడు నారా లోకేష్‌కి, కూటమి ప్రభుత్వానికి కానుకగా అందిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, ఎమ్.డి. జావీద్, రాచూరు జానకి రామయ్య, యనమల శేషు యాదవ్, సుబ్బరామయ్య, బాబు, నాగేంద్ర, బల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డిని కలిసిన జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల



**నెల్లూరు రూరల్, మే 12, ప్రభాతవార్త :** యోగ దినోత్సవం కౌంట్ డౌన్ 100 డేస్,100 ప్రోగ్రామ్స్, 100 ఆర్గనైజేషన్ భాగంగా నెల్లూరు నుంచి 100 ఆర్గనైజేషన్‌లో సెలెక్ట్ అయిన నయాగా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్వాహకులు జనసైనికులు యజ్ఞేశ్‌కి నెల్లూరు తరపున కేటాయించడంతో జనసేనపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గులకల కిషోర్ నెల్లూరు సిటీ జనసేన టీం నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి కార్యక్రమం గురించి వివరించి నెల్లూరు జిల్లా పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఆహ్వానించారు.

## శ్రీ వేదగిరి భక్తులకు అన్నదానం చేసిన నూనె మల్లికార్జున యాదవ్



**నెల్లూరు రూరల్, మే 12, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో స్వామివారిని దర్శించేందుకు వచ్చిన భక్తులుకు తన వంతు సాయంగా అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అని అనుకునే నూనె మల్లికార్జున యాదవ్ 1000 మందికి పైగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ స్వామివారి ఆశీస్సులు ప్రజలందరూ పై ఉండాలని జనసేన పార్టీ సీనియర్ నేత నూనె మల్లికార్జున యాదవ్ అన్నారు. శ్రీ లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాల భాగంగా సోమవారం ఆయన 1000 పైగా అన్నదానం చేశారు. మంగళవారం కూడా అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. గత వందేళ్లుగా వంశపారపర్యంగా తన కుటుంబ సభ్యులు ఈ అన్నదాన కార్యక్రమాన్ని రెండు రోజులు పాటు నిర్వహిస్తామని తెలిపారు. ఆ ఆనవాయితీని నేను కొనసాగిస్తున్నానని పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని చెప్పారు. పెద్ద ఎత్తున భక్తులు వస్తున్నారని అన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలకుండా అధికారులు చర్యలు చేపట్టారని అన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారికి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అన్నదాన కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారని నూనె మల్లికార్జున యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ యువ నేత పెయ్యల పవన్, తాల్లూరి వెంకట్, బి జె పి నాయకులు హాజరత్, నిజాం శివ, చంటి, మహేష్, దినేష్, జనసేన నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన

**నెల్లూరు, మే 12, ప్రభాతవార్త- వైద్యం :** ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ అండ్ టీబీ ఆఫీసర్ డాక్టర్ ఖాదర్ వలి నేతృత్వంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ సుజాత చేతుల మీదుగా కళాజాత కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కళాజాత బృందాలు జిల్లాలో పది రోజులు పాటు మారుమూల గ్రామాలు, ఎయిడ్స్ తీవ్రత ఉన్న ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఈ కళాజాత కార్యక్రమాలు వలన మరింత మందికి ఎయిడ్స్ పరీక్షలను తెలియజేయడం, హెచ్‌ఐవీతో బాధపడుతున్న వారికి అందిస్తున్న సేవలు, వారి యొక్క హక్కులు తెలియజేయడం, కొత్తగా ఏ ఒక్కరు హెచ్‌ఐవీ భారిన పడకుండా చేయడమే ప్రధాన ఉద్దేశమన్నారు.

## శ్రీఇంద్రాక్షి అమ్మవారిని దర్శించుకున్న చైర్మెన్ నర్సింహ యాదవ్



**మర్రిపాడు,మే12,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ యాదవ కార్పోరేషన్ చైర్మెన్ నర్సింహ యాదవ్ మర్రిపాడు మండలం చుంచులూరు గ్రామంలోని శ్రీ ఇంద్రాక్షి అమ్మవారిని సోమవారం దర్శించి పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని చుంచులూరులో మాత్రమే వెలసియున్న శ్రీ ఇంద్రాక్షి అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. వారికి దేవస్థాన ప్రధాన అర్చకులు సామవేద శిరోమణి మురళి కృష్ణమాచార్యులు, దేవస్థాన కమిటీ సభ్యులు ఇరుకుమాటి మురళి, జొన్నా సత్యనారాయణలు దేవస్థానం ప్రశస్తిని , ప్రాముఖ్యతను వివరించారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైన వైసీపీ కార్యాలయ పందిరి



**కందుకూరు, మే 12 ప్రభాతవార్త :** పట్టణంలోని పామూరు రోడ్డు వద్ద ఉన్న వైసీపీ పార్టీ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. దీంతో కార్యాలయం ముందున్న తాటాకుల పందిరి పూర్తిగా దగ్ధమైంది. ఈ విషయాన్ని గమనించిన కార్యాలయ సిబ్బంది అగ్నిమాపక శాఖ అధికారులకు తెలియజేయడంతో ఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పి వేశారు. కార్యాలయ ఆవరణంలో ఉన్న పందిరి సీసీ కెమెరాలు టీవీ కుర్చీలు ఆఫీసు సామాగ్రి దగ్ధమయ్యాయి. పందిరి కింద ఉన్న కార్లను తీసివేయడంతో ప్రమాదం తప్పింది.

## పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

**కావలి, మే12 ప్రభాతవార్త :** కావలి పట్టణ వైయస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఆల్తూరు సతీష్‌రెడ్డి మతృమూర్తి ఇటీవల స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న కావలి నియోజకవర్గ వైయస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి, కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సోమవారం కావలి పట్టణం పుల్లారెడ్డినగర్‌లోని వారి నివాసానికి వెళ్లారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. తన ప్రగాఢసానుభూతిని తెలిపారు.**–నూరం కుటుంబసభ్యులకు పరామర్శ...**కావలి పట్టణం 13వ వార్డుకు చెందిన నూరం వెంకటకృష్ణారెడ్డి ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న కావలి నియోజకవర్గ వైయస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి, కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సోమవారం వారి నివాసానికి వెళ్లారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. తన ప్రగాఢసానుభూతిని వ్యక్తం చేశారు.**–వినుకొండ శ్రీనివాసులు కుటుంబసభ్యులకు పరామర్శ...**కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామానికి చెందిన వినుకొండ శ్రీనివాసులు ఇటీవల రోడ్డుప్రమాదంలో మృతిచెందిన సందర్భంగా కావలి నియోజకవర్గ వైయస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి, కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సోమవారం గౌరవరంలోని వారి నివాసానికి వెళ్లారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట వైయస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## 2569 వ బుద్ధ జయంతి



**బుచ్చి మే 12 ప్రభాతవార్త :** బుద్దుని విగ్రహం వద్ద 2569 వ జయంతి వేడుకలను సోమవారం ఉదయం బుద్ద సొసైటీ ఆఫ్ ఇండియా నెల్లూరు జిల్లా అధ్యక్షులు ఉపసక కూదారి మస్తాన్ ప్రధాన కార్యదర్శి ఉపసక డాక్టర్ చీదరాల చెన్నయ్య నిర్వహించారు.ఈ సందర్భంగా కుదారి మస్తాన్ మాట్లాడుతు ప్రపంచ మానవాళికి శాంతిని బోధించిన బుద్దుని జన్మదిన వేడుకలను ఇక్కడ నిర్వహించడం ఎందో ఆనందంగ ఉందని అన్నారు. డాక్టర్ చెన్నయ్య మాట్లాడుతు సత్యాన్ని సత్యంగాను అసత్యాన్ని అసత్యంగాను తెలుసుకొని ప్రవర్తించమని చెప్పిన మహోన్నతుడై సిద్దార్ధ గౌతముడని ఆయన ప్రబోదలే విశ్వ మానవాళికి ఆచరణీయమని అన్నారు. ఈకార్యక్రమంలో శ్రీనివాసులు బౌద్ధ ఉపసిక ప్రజ్ఞబౌద సంఘం సభ్యులు,జిల్లాలోని బౌద్దులు తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

**కందుకూరు, మే 12, ప్రభాతవార్త :** ఒంగోలు ప్రకాశం భవన్‌లో కలెక్టర్ తమీమ్ అన్సారియా అధ్యక్షతన సోమవారం జిల్లా మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీ వీరాంజనేయస్వామి, పొగాకు బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్ కుమార్, పొగాకు బోర్డు ఈడీ సహచర ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, రైతులతో కలిసి పొగాకు రైతు సమస్యలపై జరిగిన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో రైతులు పొగాకు పంట ఎక్కువగా సాగు చేస్తుంటారు. గత సంవత్సరం పొగాకు ధరలతో పోలిస్తే ఈ సంవత్సరం చాలా తక్కువగా ఉన్నాయని, ఈ సంవత్సరం రైతు పెట్టుబడులు భారీగా పెరగటం వలన, ధరలు ఆశాజనకంగా లేవని రైతులు ఆందోళన చెందుతున్నారు. కావున పొగాకు బోర్డు, ప్రభుత్వం పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకోవాలని రైతులు తరుపున ఎమ్మెల్యే కోరారు. అదే విధంగా నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తొలుత ఆపరేషన్ సింధూర్ కాశ్మీర్ సరిహద్దులో పాకిస్థాన్‌తో జరిగిన యుద్దంలో అమరవీరుడైన వీర జవాన్ మురళి నాయక్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, జిల్లా మంత్రి వర్యులు సహచర ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ఇంటూరి నివాళులర్పించారు.

## వేదగిరి నరసింహ స్వామిని దర్శించుకున్న వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు రూరల్, మే 12, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ మండలంలోని నరసింహ కొండపై వెలసి ఉన్న శ్రీ వేదగిరి నరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేమిరెడ్డి దంపతులను పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు చేసి వేమిరెడ్డి దంపతులకు ఆశీర్వచనాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, నరసింహ స్వామి ఆలయ సేవా కమిటీ సభ్యులు అచ్యుత్ రెడ్డి, కేతంరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, జెట్టి మదన్ మోహన్ రెడ్డి, ఆవుల వాసు. జనసేన నాయకులు గుడి హరికుమార్ రెడ్డి, చప్పిడి శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణిలకు, బాలింతలకు పండ్లు పంపిణి చేసిన టివియస్ ట్రస్ట్



**కావలిరూరల్, మే12 ప్రభాతవార్త :** టివియస్ మెమోరియల్ చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం నర్సింగ్‌డే సందర్బంగా కావలి పట్టణంలోని ఏరియా హాస్పిటల్‌నందు ట్రస్ట్‌ఛైర్మన్ తోట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ పద్మావతి చేతులమీదుగా బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్బంగా డాక్టర్ పద్మావతి మాట్లాడారు. తోట వెంకటేశ్వర్లు తనతండ్రి జ్ఞాపకార్ధం టివియస్ ట్రస్ట్‌ను 2019 సంవత్సరంలో స్థాపించి నిరంతరం కావలి పట్టణ, పరిసరప్రాంతాలలో అనేక సేవాకార్యక్రమాలు నిర్వహించి హాస్పిటల్‌నందు పండ్లు పంపిణి చేయడం చాలా సంతోషంగా ఉందని తెలియచేశారు. ట్రస్ట్‌కి నాయొక్క సంపూర్ణ సహాయ, సహకారాలు అందిస్తానని తెలియచేశారు. టివియస్ ట్రస్ట్‌ఛైర్మన్ తోట వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మదినాన్ని అంతర్జాతీయ నర్స్‌ల దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్బంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణి చేయడం చాలా సంతోషంగా ఉందని తెలియచేశారు. నర్స్‌లు సమాజానికి వెన్నుముకలాంటి వారని, నర్స్‌లు చేస్తున్న అలుపెరుగని కృషి వారి త్యాగాలను మనం గుర్తుచేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సెక్రటరి గాదిరెడ్డి హరనాథ్, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ లక్ష్మి, లోక్‌సత్తా నాయకులు ఎం.మాలకొండారెడ్డి, ట్రస్ట్ శ్రేయోభిలాషులు పివియస్ సుధాకర్, దామిశెట్టి సురేంద్రనాథ్, నర్స్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగ పర్చుకోవాలి



**కావలిరూరల్, మే12 ప్రభాతవార్త :** రైతులు ప్రభుత్వ పథకాలు, సేవలను సద్వినియోగ పర్చుకుని ప్రయోజనం పొందాలని కావలి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సిహెచ్.నాగరాజు తెలియచేశారు. ఈ సందర్బంగా ఆయన సోమవారం మాట్లాడారు. కావలి డివిజన్‌లో భూసార పరీక్షలు నిమిత్తం మట్టినమూనా సేకరణ జరుగుతుందని, గ్రామాల్లోని ప్రతి రైతు మట్టినమూనాలు చేయించుకోవాలని, ఈ మట్టినమూనాల ఫలితం ఆధారంగానే రైతులకు రాయితీలపై జింక్, జిప్సం ఇచ్చే అవకాశం ఉంటుందని తెలియచేశారు. పచ్చిరొట్ట విత్తనాలు అయిన జీలగ, జనుము, పిల్లిపిసర మొదలగునవి యాభైశాతం రాయితీ కింద ఇవ్వడం జరుగుతుందని కావల్సిన రైతులు రైతుసేవాకేంద్రాలలోని సిబ్బందిని సంప్రదించి మీ అవసరాలను తెలియచేసినట్లయితే దానిప్రకారంగా తెప్పించి ఇవ్వడం జరుగుతుందని తెలియచేశారు. రైతుల విశిష్టసంఖ్య నమోదు కార్యక్రమం జరుగుతున్నందున ప్రతి రైతు తప్పనిసరిగా ఆర్‌యస్‌కె సిబ్బందిని సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమం కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం అయినందున 11 నెంబర్లు గల విశిష్ట సంఖ్య కార్డు ఉంటేనే భవిష్యత్తులో రైతులకు రావల్సిన రాయితీలు అన్నీకూడా పొందే అవకాశం ఉంటుందని తెలియచేశారు. లేనియెడల అనర్హులవుతారని కాబట్టి రైతుసోదరులు 1-బి, ఆధార్‌కార్డు, లింక్ అయిన ఫోన్‌నెంబర్‌తో రైతుసేవాకేంద్రాలను సంప్రదించాలని తెలియచేశారు. అన్నదాత సుఖీభవ రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఈ పథకం ద్వారా సంవత్సరంనకు మూడు విడతల్లో రైతు పెట్టుబడికి సంబంధించి రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలు సంయుక్తంగా 20వేల రూపాయలను ఇవ్వడం జరుగుతుందని తెలియచేశారు. దీనికి సంబంధించిన రైతుల రికార్డ్స్ అన్నీకూడా ఆర్‌ఎస్‌కె సిబ్బందివద్ద ఉన్నవి కనుక వారిని సంప్రదించి చిన్నచిన్న లోపాలు ఉన్నట్లయితే సరిచేసుకుని అర్హత పొందవలెనని తెలియచేశారు. ఈ కార్యక్రమం ఈ నెల 20వ తేదీలోపల పూర్తిఅవుతున్నందున రైతుసోదరులందరూ కూడా త్వరితగతిన సరిచేసుకుంటేనే ఈ పథకానికి అర్హులవుతారని తెలియచేశారు.

## 15 న ఎస్సీ కార్పొరేషన్ లోన్ దరఖాస్తుల పరిశీలన



**అనుమసముద్రంపేట,మే12,ప్రభాతవార్త:** ఏఎస్‌పేట మండలంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 15వ తేదీ గురువారం ఉదయం 10.30గంటలకు ఎంపిడిఒ కార్యాలయంలో బ్యాంక్ మేనేజర్ల సమక్షంలో దరఖాస్తును పరిశీలిస్తారని ఎంపిడిఒ ప్రసాద్ తెలిపారు. సబ్సిడీ రుణాలకొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు వారి ఒరిజనల్ సర్టిఫికేట్స్ బ్యాంక్ మేనేజర్ల సమక్షంలో పరిశీలిస్తారని కావున దరఖాస్తు దారులందరూ తప్పక హాజరు కావాలని ఎంపిడిఒ తెలిపారు.

## వీవీపాలెం తహసీల్దార్‌గా శ్రీనివాసరావు



**వలేటివారిపాలెం మే 12, ప్రభాతవార్త :** వలేటివారిపాలెం మండల తహసిల్దార్‌గా కె.శ్రీనివాసరావును నియమించారు. ప్రకాశం జిల్లా సంతమాగులూరు మండలంలో డిప్యూటీ తహసిల్దార్‌గా పనిచేస్తున్న ఈయనను అడ్‌హక్ తహసిల్దార్‌గా పదోన్నతిపై వలేటివారి పాలెం మండలంలో పనిచేయాల్సిందిగా ప్రకాశం జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ మేరకు ఈయన త్వరలో విధుల్లో చేరనున్నారు. ఇక్కడ తహసిల్దార్‌గా పనిచేస్తున్న అబ్దుల్ అమీద్ ఈ నెల ఏప్రిల్ 30న పదవీ విరమణ చేశారు. దీంతో ఖాళీగా ఉన్న ఈ పోస్టులో శ్రీనివాసరావును నియమిం చారు. అదేవిదంగా ఇక్కడి డిటీ నాయబ్‌రసూల్‌ను ఒంగోలుకు బదిలీ చేశారు.

## ముస్లీం మైనార్టీలు కార్పోరేషన్ రుణాలు

**కలిగిరి, మే12, ప్రభాతవార్త;** ప్రభుత్వంముస్లీం మైనార్టీలకోసంకార్పోరేషన్లద్వారా రుణాలు మంజూరు చేయ నుం దని మండల యంపిడిఓ ప్రత్యూష తెలిపారు. 2025;26సంవత్సరానికి సంభందించి మైనార్టీ కార్పోరే షన్ల ద్వారాసబ్సిడీ రుణములు దరకాస్తులు చేసుకోవచ్చన్నారు. 21సంవత్సరాలు పైబడి 55సంవత్సరాలలో పలవయస్సు కలిగినలబ్దిదారులు ఆన్లైయిన్‌ద్వారా సబ్సిడీ రుణాలకొరకు దరకాస్తులు చేసుకో వచ్చ న్నారు. దగ్గరలోని సచివాలయంనందుగానీ, మీసేవ కేంద్రాలనుండిగానీఆదార్, రేషన్‌కార్డుతోవెళ్లి దరకా స్తులు చేసు కొని ఆదరకాస్తు పారాలను మండల పరిషత్‌కార్యాలయంలో అందజేయవలసిందిగా యంపిడిఓ తెలిపారు.

## సబ్సిడీరుణాల కోసం మైనారిటీలు దరఖాస్తు చేసుకోండి

**బిట్రగుంట మే 12(ప్రభాతవార్త :** బోగోలు మండలంలోని మైనారిటీవర్గాలకు చెందిన అర్హులు అయినవారు 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిసబ్సిడీ రుణాల కోసం ఈనెల 25 వ తేది లోగా ఆన్లైన్ లో లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం తెలిపారు. లబ్ధిదారులు వయస్సు 21సంవత్సరాలనుండి 55 సంవత్సరాల మధ్య కలిగి తెల్లరేషన్ కార్డు కలిగి ఉండాలన్నారు. మిగతా వివరాలకోసం కార్యాలయ పనివేళల్లో సంప్రదించాలని సూచించారు.

## మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ కు సన్మానం



**బిట్రగుంట మే 12 ప్రభాతవార్త:** రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ నియ మితులైన డాక్టర్ శ్రీహరి రావుని ఆలిండియా హ్యూమన్ రైట్స్ జిల్లా జాయింట్ సెక్రెటరీ బత్తుల రవి చంద్ర, గాలి రమేష్. పర్రి గోపి, మండలం లోని కడనూతల గ్రామంలో సోమవారం కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలి పారు. సన్మానగ్రహీత మాట్లాడుతూ తన పైన ఉంచిన బాధ్యత కు తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

## డీఎస్సీ గడువు పొడిగించండి



**నెల్లూరు కలెక్టరేట్, మే 12, ప్రభాతవార్త :** డీఎస్సీ అభ్యర్థుల వయోపరిమితిని 47కు పెంచాలని, ప్రిపరే షన్ సమయం 45 రోజుల నుంచి 90రోజులకు పెంచాలని సిటీ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి సూచన మేరకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, ఈ సందర్భంగా సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కే సంజయ్ కుమార్ మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా బీఈడీ, డిఈడి నూతనంగా విద్యా సంవత్సరం పూర్తి చేసుకున్న అభ్యర్థులు టెట్, డీఎస్సీ రాయడానికి అవకాశం ఇవ్వాలని, ఎంతో ఆవేదనతో మొరపెట్టిన వారికి అవకాశం ఇవ్వకుండా, ప్రభుత్వం మొండి వైఖరితో 45 రోజుల్లో పరీక్ష నిర్వహిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని ఆక్షేపించారు. ఏడు సంవత్సరాల తర్వాత నిర్వహిస్తున్న ఈ పరీక్ష లక్షలాదిమంది విద్యార్థులు ఎదురుచూస్తున్నారని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నీ పూర్తిచేయాలని, పరీక్ష విడతల వారీగా కాకుండా ఆన్లైన్లో ఒకేసారి నిర్వహించాలని ఒకే జిల్లాకు ఒకే పేపర్ పెట్టాలని జనరల్ సెక్రెటరీ అడ్వకేట్ సుధీర్, రూరల్ నాయకులు మల్లికార్జున రెడ్డి డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో తెలియజేసిన విధంగా ప్రతి సంవత్సరం క్యాలెండర్ ఇయర్ వలె డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇర్ఫాన్. సీనియర్ కాంగ్రెస్ నాయకులు అల్లావుద్దీన్, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు రెహమాన్, డేవిడ్ పాల్గొన్నారు.

## కళల పట్ల ఆసక్తి కలిగి ఉండాలి




**వింజమూరు,మే 12, ప్రభాతవార్త :** కళల పట్ల ప్రతి ఒక్కరికి ఆసక్తి కలిగి ఉండాలని వింజమూరు గ్రంధాలయ అధికారి జ్యోతి కొండయ్య పేర్కొన్నారు. గ్రంధాలయ వేసవి శిక్షణ శిబిరంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన సంప్రదాయంలో ఉన్న 64 కళలలో లలిత కళలు ప్రసిద్ది చెందాయి, అవి సంగీతం సాహిత్యం చిత్రలేఖణం శిల్పం నృత్యం అనే ఐదు పేరుపొందినవి వాటిలో నృత్యం చాలా గొప్పదని తెలిపారు. గ్రంధాలయ వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా 12వ రోజు నృత్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నృత్యం అనేది ఒక కళారూపమని ఇది తరచుగా సంగీత విలువలు కలిగిన శరీర కదలికలు క్రమాలను కలిగి ఉంటుందన్నారు. నృత్యం సాధారణంగా సంగీత సహకారంతో ప్రదర్శించబడుతుందని తెలిపారు. కొన్ని సార్లు నరక్తకి ఏకకాలంలో సంగీత వాయిద్యాన్ని ఉపయోగిస్తుందన్నారు. నృత్యం కేవలం ప్రదర్శనకే పరిమితం కాకుండా నృత్యాన్ని వ్యాయామం యొక్క రూపంగా, అప్పుడప్పుడు ఇతర క్రీడలు, కార్యకలాపాలకు శిక్షణగా ఉపయోగిస్తారన్నారు. నృత్యం అనేది వ్యాయమము లేదా స్వీయ వ్యక్తీకరణ రూపంలో ఒంటరిగా కూడా పాల్గొనవచ్చని నృత్యం అనేది సాధారణ మానవ ప్రవర్తన, దీనికి నిర్ధిష్ట రూపకల్పన అవసరం లేదని అన్నారు. చివరగా గ్రంధాలయం ఆవరణలో చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన అలరించింది. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉన్నారు.

RAMIREDDY SUBBARAMI REDDY ENGINEERING COLLEGE
(AUTONOMOUS)
(Promoted by Ramireddy Subbarami Reddy Educational Trust)
(Accredited with 'A' Grade by NAAC | Approved by AICTE, New Delhi | Affiliated to JNTUA Anantapur)
N.H.-16, Kadanuthala (V), Bogole (M), Kavali-524142, SPSR Nellore Dt.
Ph: 9640832229 Email: principal.rsrec@gmail.com Website: www.rsrec.in

FACULTY RECRUITMENT

Applications are invited for the following posts:
**(1) Professors and Associate Professors**
in the departments of **"ECE, CSE, AI&DS, EEE, CIVIL & H&S (Maths, Physics, Chemistry and English)"**
Qualifications: M.Tech/PhD.,
Experience and Salary: As per AICTE norms.
**(2) Hostel Wardens for Boys and Girls**
Interested candidates may send their resumes along with photo-copies of all certificates (Qualifications and experience) and two passport size photographs to the undersigned on or before 25-05-25. Soft copy of resume shall also be sent to **recruitment.rsrec@gmail.com**
**DATE: 12.05.2025** **Sd/- Principal**

## అలరించిన అన్నమయ్య నగర కీర్తన కార్యక్రమం



**కావలిరూరల్, మే12 ప్రభాతవార్త :** కావలి పట్టణం వాయునందన ప్రెస్‌వీధిలోని రామాలయంనందు సోమవారం శ్రీ మాన తాళ్లపాక అన్నమాచార్య 617వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్వామివారి చిత్రపటంతో నగరకీర్తన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తాళ్లపాలెం సత్యం బృందం సంకీర్తనలు ఆలపించారు. అనంతరం అన్నమయ్య స్వరార్చన జరిగింది. ఈ కార్యక్రమంలో 80 మందికిపైగా అన్నమాచార్య కీర్తనలు ఆలపించడం జరిగింది. టంగుటూరి జయశ్రీ, కసవరాజు శ్రీనివాసులు, ఎం.చంద్రశేఖర్‌లు జ్యోతిప్రజ్వలన చేయగా ప్రార్ధనాగీతం, ప్రముఖ సంగీత విద్ధాంసుడు శ్రీధర్ ఆలపించారు. ఈ కార్యక్రమాన్ని గణపతిరాజు మారుతీరామారావు, టంగుటూరి జయశ్రీలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం తీర్థప్రసాదవినియోగం జరిగింది.

## నేత్రదానం, అవయవదానంపై అవగాహన కార్యక్రమం



**కావలి, మే12 ప్రభాతవార్త :** మనదేశంలోని అంధులలో దాదాపు 20శాతం మంది కార్నియాలోపంగల అంధులు ఉన్నారని, చనిపోయినవారి కార్నియా సేకరించి వారికి చూపు కల్పించవచ్చునని కావలి రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలియచేశారు. కావలి రెడ్‌క్రాస్ పాలక మండలి సభ్యురాలు, అభయం సేవాసంస్థ నిర్వాహకురాలు యిలింద్రశ్రీవాణి ఆధ్వర్యంలో శ్రీసత్యసాయి భజనమందిరంనందు ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాల సందర్భంగా సోమవారం నేత్ర, అవయవదానాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడారు. 70 మంది కార్నియా అంధులకు ఒక్కరు మాత్రమే నేత్రదానం చేస్తున్నారని తెలియచేశారు. 140 కోట్లమందిలో ఒకశాతం మంది నేత్రదానం చేసినా కార్నియా అంధులు ఉండరని తెలియచేశారు. బ్రెయిన్ డెడ్ అయినపుడు, అవయవదానం, బతికిఉన్నపుడే కాలేయదానం, చనిపోయినతర్వాత భౌతికకాయాన్ని మెడికల్ కాలేజీలకు దానం చేయవచ్చునని తెలిపారు. యిలింద్రశ్రీవాణి మాట్లాడారు. నేత్రదానాన్ని అందరూ ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 15 మంది చనిపోయిన తర్వాత నేత్రదానం చేయించిన కుటుంబసభ్యులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి సేవాసమితి కన్వీనర్ కొత్తూరి సత్యం, అభయం సేవాసంస్థ నిర్వాహకులు యిలింద్రవెంకటేశ్వర్లు (ఇవియస్), నూనె రామమోహన్, రెడ్‌క్రాస్ ప్రతినిధులు డి.రవిప్రకాష్, కె.హరినారపరెడ్డి, ఆరికట్ల మధుసూధన్‌రావు, ఒరుగంటి వెంకటేశ్వర్లు, జెనిగర్ల మనోహర్, మోడరన్ ఐ బ్యాంక్ ప్రతినిధి జి.సురేష్, రోటరీక్లబ్ అధ్యక్షురాలు ఎస్.స్వర్ణలత, గ్రీన్‌హ్యాండ్స్ సంస్థ ప్రతినిధులు గాయత్రి, కామాక్షి, తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం రాములోరి కళ్యాణం



**జలదంకి, మే12, ప్రభాతవార్తః** జలదంకి మండలం రామవరప్పాడులో సోమవారం సీతారాముల కళ్యాణం కమనీయంగ సాగింది. శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగ గత మూడురోజులనుంచి స్వామి వారి వేడుకలు నిర్వహి స్తున్నారు .నూతనంగ నిర్మించిన రామాలయాన్ని విద్యుత్ దీప కాంతులతో మిరుమిట్లు గొలిపేలచేసి సుంద రంగ తీర్చిదిద్దారు. గ్రామస్తులు, ఇతర ప్రాంతాలలో స్థిరపడి స్వగ్రామానికి విచ్చేసిన వారి సందడి నడుమ రాములోరి తిరునాళ్ళు అంగరంగ వైభవంగ జరుగుతున్నాయి. అందులో భాగంగ కళ్యాణ క్రతువు భక్తిశ్రద్దలతో చేపట్టారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగ సిద్దంచేసిన వేదికమీదుకు తీసుకువచ్చారు. సుందరంగ అలంకరించిన అనంతరం మేళతాళాలు మ్రోగుతుండగ కళ్యాణ ఘట్టాన్ని అర్చక స్వాములు సాంప్రదాయ బద్దంగ చేపట్టారు. భక్తులుజైశ్రీరామ్ అంటు వేదిక ప్రాంగణాన్ని మారుమ్రోగిస్తుండగ కళ్యాణ వేడుక సాగిన తీరు అద్భుతం. సీతారాముల పెళ్ళిపీటలమీద ఆశీనులైన వేళ వేయి శుభములు కలుగుతాయని ఆఘట్టాన్ని అర్చకులువివరిస్తుంటే భక్తులు తన్మయత్నంలో మునిగిపోయారు. భగవంతుని కళ్యాణం కనులార చూసేభాగ్యం కలిగిందని సంబరపడ్డారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. రాత్రివేళ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈసందర్బంగ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగ కుండ నిర్వాహకులు పకడ్బంది ఏర్పాట్లు చేశారు. గ్రామ పెద్దలు ఉన్నం రవినాయుడు. వినోద్ తదితరులు పర్యవేక్షిస్తు తిరుణాళ్ళను విజయవంతం గావిస్తున్నారు.

## ఎంఆర్సీకి చేరిన పాఠ్యపుస్తకాలు



**వింజమూరు, మే 12, ప్రభాతవార్త :** వింజమూరు మండలంలో ప్రభుత్వ పాఠశాలలో పునఃప్రారంభానికి ముందుగా ప్రభుత్వ పాఠ్య పుస్తకాలు మండల విద్యాశాఖ కార్యాలయానికి చేరాయి. మండలానికి అవసరమైన 15 వేల 93 రావాల్సి ఉండగా 13,844 పుస్తకాలు వచ్చాయి. మిగిలిన 1249 పుస్తకాలు త్వరలో వస్తాయని ఎంఈఓ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. అవి ఒకటో తరగతి సంబంధించి 576, రెండో తరగతికి 576, మూడో తరగతికి 1048, నాల్గో తరగతికి 1004, ఐదో తరగతికి 1056 ఇవి ప్రాధమిక పాఠశాలకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు అలాగే ఉన్నత పాఠశాలకు సంబంధించిన ఆరో తరగతికి 1590, ఏడో తరగతి 1292, 8వ తరగతి 1376, 9వ తరగతి 1432, 10వ తరగతి 3894 సెట్లు వచ్చాయని తెలిపారు. వాటిని ప్రారంభంలోనే విద్యార్థులకు అందజేస్తామని తెలిపారు.

## కలెక్టర్‌ను కలిసిన ఉపాధి హామీ పనుల నిజ నిర్ధారణ కమిటీ జిల్లా సభ్యులు



**నెల్లూరు కలెక్టరేట్, మే 12, ప్రభాతవార్త :** సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్‌ను కలిసిన నిజ నిర్ధారణ కమిటీ జిల్లా సభ్యులు గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 100 రోజులు ఉపాధి పనుల సోషల్ ఆడిట్‌చే తనిఖీలు చేపట్టిన జిల్లా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా 14 మండలాలు పరిదిలో గుర్తించిన ప్రభుత్వ, ప్రజాధనం దుర్వినియోగం కాబడి అవినీతి, అక్రమాలకు పాల్పడిన సిబ్బంది, అధికారులపై కేసులు నమోదు, నిధులు రికవరీ చేయించి అధికారిక దుర్వినియోగం చేసిన అధికారులపై పూర్తిస్థాయి విచారణ జరిపించి తగిన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఈ విషయంపై కలెక్టర్ ఉపాధి హామీ పథకం పిడి గంగాభవానిని పిలిచి చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 100 రోజులు ఉపాధి పనులలో జిల్లా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. గంగాభవాని జిల్లా వ్యాప్తంగా గత ప్రభుత్వంలో ఆర్థిక సంవత్సరం 2023 - 2024 గాను ఉపాధి హామీ పనులకు సంబంధించిన ప్రస్తుత ప్రభుత్వంలో చేపట్టిన 14 మండలాలు పరిధిలో సోషల్ ఆడిట్‌చే తనిఖీలు చేపట్టి దాదాపుగా 5 కోట్ల రూపాయల పైనే ఉపాది పనులకు సంబంధించి ప్రభుత్వ, ప్రజాధనం దుర్వినియోగం కాబడి అవినీతి, అక్రమాలు జరిగినదని గుర్తించి ప్రజలకు వివిధ పత్రికల ద్వారా తెలియపరిచారని, నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు రఘు తెలిపారు.

## రేషన్ కార్డులు కోసం దరఖాస్తు చేసుకోండి



**వింజమూరు, మే 12, ప్రభాతవార్త :** కొత్త రేషన్ కార్డును పొందేందుకు ఇంత వరకు కార్డులు లేని వారు ప్రస్తుతందరఖాస్తు చేసుకోవచ్చని తహశీల్దార్ హమీద్ తెలిపారు. కొత్త రేషన్ కార్డు పొందేందుకు ఆ వ్యక్తి ఖచ్చితంగా స్థానికుడే ఉండాలి. హౌస్ హోల్డ్ మ్యాపింగ్‌లో తప్పనిసరిగా నమోదై ఉండాలి, ఏ సచివాలయం పరిధికి చెందిన వారు ఆ సచివాలయంలోనే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇంత వరకు కార్డు లేకుండా ఎటు అమ్మగారి అటు అత్తగారి కార్డుల్లో చేకుండా ఉన్న వారు కొత్త కార్డులు పొందేందుకు అర్హులన్నారు. అదే విధంగా చిన్న పిల్లలను కలిపేందుకు వారి యొక్క పుట్టిన తేదీ ధృవ పత్రం అలాగే వివాహమైన వధువును కార్డులో కలిపేందుకు వారి యొక్క వివాహ ఫొటో లేదా ఆధార్ కార్డుతో భర్త పేరు ఉన్న దానిని పరిగణలోకి తీసుకుంటారన్నారు. ఆధార్ కార్డు ఆ గ్రామానికి చెందినదై ఉండాలని తెలిపారు. తప్పుగా ఉన్న ఆధార్‌ను వదిలేసి కొత్త ఆధార్‌తో ముందుగా ప్రాధికార సర్వేలో కలిపిన తర్వాత మాత్రమే సీలింగ్ చేయగలరని తెలిపారు. అదే విధంగా ఆధార్‌లో చిరునామ తప్పుగా ఉన్నట్లయితే ఆ పరిధిలోని సచివాలయంలో మార్పు చేసుకోవచ్చన్నారు. అలాగే కుటుంబ పెద్ద వేలిముద్రతో మాత్రమే ఆ విధంగా చేయవచ్చన్నారు. బియ్యం కార్డు వద్దనుకున్నవారు ఆ సచివాలయంలో సరెండర్ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. కావున మరిన్ని పూర్తి వివరాలకు సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్‌ను కలిసి పొందవచ్చన్నారు. కావున అర్హత కలిగిన వ్యక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు.

## ఘనంగా వాడిపూడెమ్మ అమ్మవారి జాతర



**వెంకటాచలం, వే12, ప్రభాతవార్తః** మండల పరిదిలోని నిడిగుంటపాలెం గ్రామంలో వెలసియున్న వాడి పూడెమ్మ అమ్మవారి జాతర మహోత్సవ కార్యక్రమాన్ని సాగునీటి సంఘ అద్యక్షులు, మాజి బాజాప మండల అద్యక్షులు కుంచ శ్రీనివాసుల యాదవ్ ఆద్వర్యంలో అమ్మవారి జాతర కార్యక్రమం మూడు రోజులపాటు అత్యంత వైభవంగ నిర్వహించారు. మొదటిరోజు గంగమ్మ కొలుపు మేళతాళాల నడుమ వీరతాళ్ళు, గంగమ్మ విగ్రహాన్ని వాహనంపై ఆశీనులుచేసి గ్రామంలో ఉత్సవం వైభవంగ చేపట్టారు. రెండవరోజు మహిళలు బోనాలు వీరతాళ్ళు, కొమ్ము వాయిద్యాల నడుమ నిర్వహించారు. నేడు అమ్మవారికి పొంగళ్ళ ఉత్సవం నిర్వహించనున్నారు. ఈకార్యక్రమానికి సర్వేపల్లి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, జిల్లాలో వున్న బిజెపి నాయకులు హాజరుకానున్నారు. అదికసంఖ్యలో మహిళలు గ్రామస్తులు పాల్గొని బోనాల ఉత్సవాన్ని తిలకిం చారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల అద్యక్షులు అసనాపురం శ్రీనివాసులు, గ్రామమస్లులు తదితరులు పాల్గొన్నారు.

## గరుడ వాహనంపై విహరించిన శ్రీలక్ష్మీ నరసింహుడు



**వింజమూరు, మే 12, ప్రభాతవార్త :** వింజమూరు మండలంలోని నల్లగొండ్ల గ్రామంలో నీలగిరి పర్వతంపై కొలువై ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం బంగారు గరుడ వాహనంపై లక్ష్మీ నరసింహస్వామి గ్రామంలోని పురవీధుల్లో వివహరించారు. సోమవారం లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఉదయం పూజా కార్యక్రమాలు నిత్య హోమములు, గరుడ ఉపవాసములు, మొక్కులు చెల్లించుట, కొండి కాసులు చెల్లించుట, వేద పారాయణం నిత్య హోమములు నిర్వహించారు. సాయంత్రం ఆలయ దిగువ భాగంలో ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి వారికి సహస్ర నామార్చన స్వామివారి శంకుచక్రగదా దారియై గజేంద్ర మోక్ష అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా నల్లగొండ్ల గ్రామంలోని దక్షిణపు వీధి వారు వ్యవహారించారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తులకు అల్పాహార విందు మధ్యాహ్నం భోజనం రాత్రికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మ్యూజికల్ నైట్ నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త ఎల్‌సీ కొండారెడ్డి పర్యవేక్షించారు. స్వామివారి బ్రహ్మోత్సవ పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు పరాంకుశం సత్యనారాయణ ఆచార్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులు, తనూజ్ విష్ణువర్ధనాచార్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి శ్రీ లక్ష్మీ నరసింహస్వామికృపకు పాత్రులయ్యారు.

## వైశాఖ పౌర్ణమి సందర్భంగా లక్షమల్లెల పూజ



**కావలి, మే12 ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని శ్రీ కలుగోళశాంభవి దేవస్థానంనందు గ్రామదేవత శ్రీకలుగోళశాంభవి అమ్మవారికి లక్షమల్లెల పూజ సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి సహకారంతో వైశాఖపౌర్ణమి సందర్భంగా 108 మంది ముత్తయిదువులచే లక్షమల్లెల పూజ ఘనంగా నిర్వహించారు.

## జనవిజ్ఞాన వేదిక శాఖ ఆధ్వర్యంలో బస్టాండ్‌లో ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం కార్యక్రమం



**ఉదయగిరి, మే 12, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలోని జనవిజ్ఞాన వేదిక శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక బస్టాండ్ సెంటర్ నందు ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం అని నినాదంతో మండల స్థాయి అధికారులు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచులు వద్దు.. గుడ్డ సంచులే ముద్దు అనే కార్యక్రమాన్ని జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక, వెంకురెడ్డి జూనియర్ కళాశాల స్పాన్సర్‌తో 300 గుడ్డ సంచులను పంచడం జరిగింది. అందరూ ప్లాస్టిక్ సంచులను బహిష్కరించి గుడ్డ సంచులను లేదా జనపనార సంచులను వినియోగించమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మిత శ్రీనివాసులు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గౌస్ భాషా, జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ దస్తగిరి అహ్మద్, గాజులపల్లి రామిరెడ్డి, మండల అధ్యక్షులు మున్నా దావూద్, షబ్బీర్ యాఖత్, సీనియర్ నాయకులు గాజుల రంతు, జానీ, గాజుల హర్షత్, మహ్మద్ అలీ, హైదర్స్, జమీర్, అహ్మద్, షబ్బీర్, అహ్మద్, జీసీ ఓబుల్‌రెడ్డి, సంఘం భాస్కర్‌రెడ్డి, జనవిజ్ఞాన వేదిక అభిమానులు, ఉదయగిరి సబ్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## సేవా దృక్పదం చేయాలనే ఆలోచన ఉంటేనే వైద్య రంగంలోకి..



**కోవూరు, మే 12 ప్రభాతవార్త** : సేవా దృక్పదంతో ఏమైనా చేయాలనే ఆలోచన ఉంటేనే వైద్య రంగం ఎన్నుకోవాలని జిల్లా టీబీ,క్షయ, ఎయిడ్స్ నివారణ అధికారి డాక్టర్ ఎస్కే ఖాదర్వలి తెలిపారు. కోవూరు లోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్ది ప్రభావతి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సీహెచ్‌సీలో పనిచేస్తున్న 18 మంది నర్సులకు మెమెంటో, శాలువాతో సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్లారెన్స్ నైటింగేల్ చేసిన సేవలు ఎనలేనివన్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో నర్సులు చేసిన సేవలు మరువరానివన్నారు. వాస్తవంగా వారు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా రోగులను కనిపెట్టుకుని వారు చేసిన సేవలు అజరామరంగా నిలిచిపోయాయన్నారు. సమాజం మనకేమిచ్చింది అని కాకుండా సమాజానికి మనం ఏమి ఇచ్చాము అనే ఆలోచన దృక్పదం ప్రతి ఒక్కరిలో ఉండాలన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ట్రస్టు నిర్వాహకులు పెద్ది మారుతీ నాగార్జున, సత్యవతి దంపతులు, కుటుంబ సభ్యులు ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. కొంతమంది కోట్లలో డబ్బు ఉన్నా సేవ చేయాలనే ఆలోచన కొందరిలో ఉంటుందని, అటువంటి కోవకు చెందిన వారే ట్రస్టు నిర్వాహకులు అన్నారు. రిటైర్డ్ ప్రధానో పాధ్యాయులు డాక్టర్ నరసింహమూర్తి మాట్లాడుతూ తల్లి గర్భంలో నుంచి వచ్చిన శివువుని సురక్షితంగా మాతృమూర్తి ఒడిలోకి చేర్చడంలో నర్సులు చేస్తున్నస సేవలకు కొలమానం ఏమీ లేదన్నారు. మానవత్వం సేవా నైపుణ్యం అందించిన ఫ్లారెన్స్ నైటింగేల్ జయంతిని అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా జరుపు కోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల అమ్మ లాంటి నర్సుల ఆదరణ ఎవ్వరూ మరువలేరన్నారు. వైద్య రంగంలో వైద్యులు అందించే సేవలు కంటే అమ్మలా రోగులను అక్కున చేర్చుకుని ఆదరించే నర్సుల సేవలే ఎనలేనివన్నారు. ట్రస్టు నిర్వా హకులు చేస్తున్న సేవలు ఇతరులకు స్ఫూర్తిదాయమన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ లీలావతి, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, డాక్టర్ వెంకటాచలపతి గౌడ్, ట్రస్టు సభ్యులు వేముల నిఖిల్, పెద్ది హితేష్‌కుమార్‌లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు , ఫార్మాసిస్టులు, ఆరోగ్య సిబ్బంది, పారిశుధ్య కార్మికులు ఉన్నారు.

## రవిచంద్రని మర్యాదపూర్వకంగా కలిసిన జెడ్‌ఎస్ ప్రసాద్



**నెల్లూరు, మే 12, ప్రభాతవార్త –వైద్యం** ఆంధ్రప్రదేశ్ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటి బోర్డు చైర్మన్‌గా నియమితులైన టీడీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జెడ్ శివ ప్రసాద్ దంపతులు సోమవారం నగరంలోని మాగుంట లేఅవుట్‌లో ఉన్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, శాసనసభ్యులు, నెల్లూరు జిల్లా మాజీ అధ్యక్షుడు బీద రవిచంద్రను నెల్లూరు నగరం, మాగుంట లేఅవుట్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వ కంగా కలిశారు. శివప్రసాద్‌కు బీద శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీదచంద్రను డాక్టర్ జెడ్ శివప్ర సాద్ శాలువాతో సన్మానించి పూలకుండీ అందించారు.

## కార్పొరేషన్ లిమిట్స్‌లోని పలు సమస్య పై కలెక్టర్‌ను కలిసిన కిషోర్ గునుకుల



**నెల్లూరు కలెక్టర్, మే 12, ప్రభాతవార్త** సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కార్పొరేషన్ లిమిట్స్ లోని పల్లె సమస్యలపై కలెక్టర్‌కు వెలితి పత్రం అందజేసిన గునుకుల కిషోర్ నగరంలో ఏడు బాక్స్ టైప్ బ్రిడ్జిలు శాంక్షన్ చేసి 8 సంవత్సరాల గడిచినప్పటికీ కార్యాచరణ కాలేదు. స్థానికంగా ట్రాఫిక్ సమస్యలు నివారించాలంటే, వాటి నిర్మాణం త్వరితగతిన నిర్మించాలని, జనసేన పార్టీ దృష్టికి కార్పొరేషన్ లిమిట్‌లోని వచ్చిన సమస్యల గురించి కలెక్టర్‌ని కమిషనర్‌ని కలిసి వివరించడం జరిగింది. సానుకూలంగా స్పందించి పరిశీలించి త్వరలో వాటి పరిష్కార మార్గాలను చూపుతామని కలెక్టర్ తెలిపారు.జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి సిటీ పర్యవేక్షకులు గునుకల కిషోర్,జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్,నగర కార్యదర్శి హేమచంద్ర యాదవ్,సిటీ వీర మహిళ శాంభవి, జనసేన నాయకులు యాసిన్,నరహరి,బాలు పాల్గొన్నారు.

## జడ్‌పీలో వీర జవాన్ మురళీ నాయక్ చిత్రపటానికి ఘనంగా నివాళులు



**నెల్లూరు కలెక్టరేట్, మే12,ప్రభాతవార్త** జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనంఅరుణమ్మ, జిల్లా ప్ర జా పరిషత్ కార్యాలయనందు సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం కళ్లితండాకు చెందిన మురళీ నాయక్ పాకిస్తాన్ జరిపిన కాల్పుల్లో వీరమరణం పొందిన మురళీనాయక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.జిల్లా ప్రజాపరిషత్ సీఈవో,డిప్యూటీసీఈవో,కార్యాలయ సిబ్బందిపాల్గొన్నారు.

## ఒంగోలు ఎంపీ మాగుంటను కలిసిన జూపల్లి



**వింజమూరు, మే 12, ప్రభాతవార్త** ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డిని సోమవారం వింజమూరు మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు కన్స్యూమర్ రైట్స్ రాష్ట్ర కమిటీ సభ్యులు చేబ్రోలు వసంతరావు ఒంగోలులోని ఎంపీ స్వగృహంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. మాట్లా డుతూ ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి అలాగే వింజమూరు పట్టణానికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేయగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.

## దేవాదాయశాఖ మంత్రి ఆనం రాకను జయప్రదం చేయండి



**వింజమూరు, మే 12, ప్రభాతవార్త** మండలంలోని నల్లగొండ గ్రామం లోని నీలగిరి పర్వతంపై వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బ్ర హ్మోత్సవాలు 9వతేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహింపబుతున్నా యని మాజీ ఎఫ్‌సీఐ డైరక్టర్ అంకి నపల్లి ఓబుల్‌రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం స్థానిక వీఆర్ ఫంక్షన్ ప్లాజాలో తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా 14వ తేదీన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసు లురెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి(కావ్యకృష్ణారెడ్డి) ,కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, బ్రహ్మోత్సవ కార్యక్రమాలకు హాజరవుతారని ఆయన తెలిపారు. కావున మండలంలోని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, స్వామివారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారి కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలోతెలుగుదేశం మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, మండల మాజీ కన్వీనర్ గూడా నర్సారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, వింజమూరు సొసైటీ మాజీ చైర్మన్ జూపల్లి రాజారావు, వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, గణపం సుదర్శన్‌రెడ్డి, గువ్వల కృష్ణారెడ్డి, మంచాల శ్రీనివాసనాయుడు, కొండస్వామి, పాములపాటి మాల్యాద్రి, అంకెనపల్లి పుల్లారెడ్డి ఉన్నారు.

## రామలింగేశ్వర స్వామి వారి పూజలో పాల్గొన్న జిల్లా జడ్జి రమ



**విడవలూరు, మే 12, ప్రభాతవార్త:** మండలంలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన రామతీర్థం రామలింగేశ్వర స్వామి పూజల్లో జిల్లా జడ్జి రమ దంపతులు పాల్గొన్నారు. స్వామి అమ్మవార్లకు సోమవారం ఉదయం అభిషేకాలు, అర్చనలు అర్చకులచే అత్యంత వైభవంగా చేశారు. అనంతరం ఆలయ సాంప్రదాయంతో దంపతులను సన్మానం చేసి ప్రసాదాలు అందజేశారు. ఆలయ నిర్వహణ అధికారి జి.రామకృష్ణ, అర్చకులు శ్రీనివాస్ శర్మ, జూనియర్ అసిస్టెంట్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గరుడ సేవ అలంకారంలో కోదండరాముడు





**కోవూరు, మే 12 ప్రభాతవార్త** : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న ఎ కోదండరామ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారు గరుడ సేవ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. అనంతరం కోవూరు పురవీధుల్లో ఊరేగారు. సోమవారం గరుడసేవ ఉత్సవానికి ఉభయకర్తలుగా కోవూరు ఆర్యవైశ్య సంఘం వ్యవహరించారు. రుత్వికులు శ్రీకాంతాచార్యులు, ఆలయ పున:నిర్మాణ దాత కాటంరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, లక్ష్మి దంపతులు, ఆలయ కార్యనిర్వాహణ అధికారి దర్గయ్య, రుత్వికులు నాగేశ్వరరావు, రాఘవాచార్యులు, తదితరులు ఉన్నారు.

## డ్రైను కాలువల పూడికతీత పనులను క్రమం తప్పకుండా చేపట్టండి : కమిషనర్ వై.ఓ. నందన్



**నెల్లూరు కార్పొరేషన్,మే 12 ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో డ్రైను కాలువల పూడిక తీత పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని, సిల్ట్ ను రోడ్లపై ఉంచకుండా ప్రణాళిక బద్ధంగా తొలగించేయాలని కమిషనర్ వై.ఓ నందన్ పారిశుధ్య విభాగం అధికారులు, సిబ్బందిని ఆదేశించా రు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 17 వ డివిజన్ ఆకుతోట, బాబా నగర్ తదితర ప్రాంతాలలో కమిషనర్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పి. నారాయణ, రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ల సూచనల మేరకు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా డ్రైను కాలువల పూడికతీత పనులతో పాటు పూర్తిస్థాయిలో సిల్ట్ తొలగించేందుకు నగరం మొత్తం చిన్న, పెద్ద డ్రైను కాలువల్లో డీసిల్టేషన్ పని మొదలుపెట్టామని తెలిపారు. అన్ని డివిజన్లలో గ్యాంగ్ వర్క్ చేపట్టి డ్రైను కాలువలను ఆక్రమిస్తూ నిర్మించిన ఆక్రమణలు, ర్యాంపులు, మెట్లను తొలగించి వంద శాతం సిల్ట్ తొలగింపు పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. గత కొన్నేళ్ల నుంచి డ్రైను కాలువల అడుగు భాగంలో పేరుకుపోయిన సిల్ట్ ను మిషన్ల సహాయంతో తొలగించడంతో దోమల ఎదుగుదలకు అవకాశం లేకుండా పోతుందని, దోమల శాశ్వత నిర్మూలనకు పూడికతీత పనులు ఉపయుక్తమవుతాయని కమిషనర్ తెలిపారు. డ్రైను కాలువలను ఆక్రమిస్తూ సమీప గృహాల వారు ఏలాంటి శాశ్వత నిర్మాణాలను చేపట్టరాదని, డ్రైను కాలువల పూడికతీత పనులకు అడ్డంకిగా ఉంటే ఇంటికి సంబంధించిన మెట్లు, ర్యాంపులు, తదితర నిర్మాణాలను తప్పనిసరిగా తొలగించేస్తామని కమిషనర్ తెలియజేశారు. రోడ్లపై నిరుపయోగంగా ఉన్న వాహనాలు, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు తదితర వాటిని వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే గృహ వ్యర్థాలను అందించాలని, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను వేస్తే జరిమానాలతో పాటు అవసరమైతే క్రిమినల్ చర్యలు కూడా తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. అన్ని డివిజన్లలో క్రమం తప్పకుండా డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను చేపట్టాలని, తడి పొడి చెత్తను విడివిడిగా సేకరించేలా సిబ్బందిని పర్యవేక్షించాలన్నారు. నూతన భవనాలకు సంబంధించిన అసెస్మెంట్ ను పరిశీలించి, పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది ద్వారా కొలతలు వేయించి పన్ను డిమాండ్ నోటీసులను తనిఖీ చేశారు. నూతన భవన నిర్మాణాల వద్ద బిల్డింగ్ ప్లాన్, అనుమతులను తప్పనిసరిగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్, శానిటేషన్ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, వార్డ్ సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్అండ్‌బి స్థలం ఆక్రమణపై చర్యలు



**చేజర్ల మే 12 ప్రభాతవార్త** చేజర్ల మండలం ఆదూరుపల్లి బస్టాండ్ సెంటర్‌లో ఆర్అండ్‌బి స్థలం ఆక్రమణకు గురి కావడంతో సోమవారం చేజర్ల తహ సిల్దారు బి .మురళీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆదూరుపల్లిలో ఉన్నటువంటి రహదారుల స్థలం రోడ్డుకి ఇరువైపుల దుకాణదారులు అక్రమించడంతో ఇటీ వల పలు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. దీంతో స్థానికుల నుండి ఫిర్యాదులు అందడంతో తహసిల్దారు ఆర్అండ్‌బి అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి అక్రమణ దారులను గుర్తించి మార్కింగ్ చేయడం జరిగింది. ఆక్రమణ దారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో రెవిన్యూ అధికారులు,ఆర్అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.

## ఈశ్వరమ్మ దేవస్థానం నిర్మాణంకు రూ. లక్ష యాభై వేలు విరాళం మాజీ జెడ్పిటిసి సభ్యురాలు రమాదేవి



**విడవలూరు, మే 12 ప్రభాతవార్త:** మండలంలోని రామతీర్థం పాతూరు గ్రామంలో వెలసి ఉన్న ఈశ్వరమ్మ దేవస్థానంకు మాజీ జెడ్పిటిసి సభ్యురాలు రమాదేవి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ చిమటా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అభిలాష్ కుమార్ వారి జ్ఞాపకార్థంగా ఈశ్వరమ్మ దేవస్థానం అభివృద్ధి కొరకు 1,50,000 కాపులకు అందజేశారు. ఈ సందర్భంగా అమ్మవారి దేవస్థానం నిర్మాణం కొరకు సహాయం అందజేయడం ఎంతో సంతోషకరమైన విషయమని వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కాపులు కోరారు. అనంతరం కాపులకు నగదును చేశారు. ఈ కార్యక్రమంలో నాటూరు వెంకటేశ్వర్లు, తంబి శ్రీనివాసులు, తంబి రామలింగయ్య, పురిణి పోలయ్య, నెల్లూరు చెంచురత్నం, నాటూరు గోవిందయ్య, నాగేంద్ర, పురిణి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సమస్యలు తెలిపితే పరిశీలన పరిష్కారం : తహసిల్దార్



**కొడవలూరు, మే 12, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా వేదిక పరిష్కార కార్యక్రమంలో మండల ప్రజలు పాల్గొని సమ స్యలు తెలిపితే పూర్తి పరిశీలన చేపట్టి తద్వారా పరిష్కారం చేయడం జరుగుతుందని తహసిల్దార్ కె.స్ఫూర్తి రెడ్డి తెలియజేశారు. మండల రేషన్ కార్డులు, ఆధార్, రైతులకు అడంగల్ సంబంధిం చి సమస్యలను వీఆర్వోలు పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలి. ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం చేయ రాదని వీఆర్వోలకు అవగాహన కార్యక్రమం ఏర్పా టు చేశారు. అనంతరం ప్రజల వద్ద అర్జీలు స్వీకరించారు. పలు శాఖ అధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పరికరాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**బుచ్చి మే 12 ప్రభాతవార్త** మండలంలోని రెడ్డిపాళెంలో వ్యవసాయశాఖ తరపున వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా సబ్సిడిపై రైతులకు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు 21 ట్రాక్టర్ పనిముట్లు, 4,55, రూపాయాల రాయితీతో 14 పవర్ స్ప్రేయర్లు 1,40,000 రూపాయాల రాయితీతో రైతులకు పంపిణి చేయడం జరిగిందని అన్నారు. 2025 – 26 సంవత్సరానికి గాను ప్రభుత్వం ద్వారా అన్నదాత సుఖీభవ పథకానికి మార్గదర్శకాలు విడుదల చేయడం జరిగిందని అన్నారు. సంవత్సరానికి ఒక్క రైతు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 14 వేలు, కేంద్ర ప్రభుత్వం 6 వేలు చొప్పున మొత్తం 20 వేల రూపాయాలు సాగు ఖర్చుల కొరకు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులందరు వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకొని ముందుకు వెళ్లాలని ఆమె సూచించారు.ఏడిఏ డి.సుజాత, అగ్రికల్చర్ ఏ.ఇ సురేంద్రరెడ్డి, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.




## మాలేపాటిని కలిసిన మండల నాయకులు

**- మాలేపాటికి ఏపీ ఆగ్రో ఇండస్ట్రీస్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ నియామకం పట్ల హర్షం**



**దగదర్తి, మే 12, ప్రభాతవార్త** మాజీ ఇరిగేషన్ బోర్డు డైరక్టర్ మాలేపాటి రవీంద్రనాయుడుని దగదర్తి గ్రామంలోని వారి స్వగృహం నందు దగదర్తి మండలంలోని ఆయా పంచాయతీల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాలేపాటి వంశాభిమానులు కలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడుకి ఆంధ్రప్రదేశ్ ఆగ్రో ఇండస్ట్రీస్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా పదవి వచ్చినందుకు గాను పలువురు ఆనందాన్ని వెలిబుచ్చారు. అదే విధంగా కూటమి ప్రభుత్వం పేదలకు మంజూరు చేస్తున్న రేషన్ కార్డులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, తెలుగుదేశం పార్టీ చేస్తున్న మంచి కార్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మాలేపాటి రవీంద్రనాయుడు ఈ సందర్భంగా కోరారు. అక్కడకు విచ్చేసిన వారందరికి భోజనం ఏర్పాటు చేయడం జరిగింది.

## గజవాహనంపై విహరించిన శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహుడు



**పెంచలకోన(రాపూరు), మే12ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో బాగంగా సోమవారం రాత్రి శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారు గజవాహనంపై కోనలో విహరించారు. ఈ సందర్భంగా ముందుగా స్వామి వారికి పూజలు నిర్వహించారు.అనంతరం స్వామి వారిని గజవా హనంపై వుంచి కోనలో గజవాహనోత్సవం నిర్వహించారు. రాత్రి 11 గంటలకు స్వామి వారికి ఏకాంత సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ బ్రహ్మోత్సవాల సేవా కమిటీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, సేవా కమిటీ సభ్యులు పీర్ల సోమయ్య యాదవ్,పలువురు సేవా కమిటీ సభ్యులు టీడిపి రాపూరు మండల నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి,మూరం రెడ్డి మధుసూధన్ రెడ్డి, పెద్ద ఎత్తున భక్తులు వున్నారు.బ్రహ్మోత్సవాలో బాగంగా మంగళవారం స్వామి వారికి వసంతోత్సవాలు, చక్రస్నానం, సాయంత్రం తెప్పోత్సవం, రాత్రి అశ్వవాహన సేవ నిర్వహిస్తారు. అనంతరం రాత్రి 11 గంటలకు నిర్వహించే ధ్వజావరోహణతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

## కోనలో వైభంగా శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహుని రధోత్సవం



**పెంచలకోన(రావూరు), వేు12ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో బాగంగా సోమవారం సాయంత్రం స్వామి వారి రధోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఇందులో బాగంగా ముందుగా స్వామి,అమ్మవార్లను పలురకాలైన పుష్పాలతో శోభాయమానంగా ఆలంకరించిన రధంపైవుంచి ఉభయదాతలైన బోడ్డు వేణుగోపాల్ రెడ్డి కుటుంబసభ్యులుపూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల గోవింద నామస్మరణలతో స్వామి వారి రధాన్ని కోనలోని మాఢవీధులలో లాగుతూ తన్మయం చెందారు. స్వామి వారి రధోత్సవం సందర్భంగా ఎటువంటి తోపులాటలు జరగకుండా రాపూరు సిఐ సత్యనారాయణ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిచంచారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ఈ రధోత్సవాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మోత్సవాల సేవా కమిటీ చైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీనారాయణ, నూతలపాటి శ్రీధర్ నాయుడు, సేవా కమిటీ సభ్యుడు పీర్ల సోమయ్య యాదవ్,పలువురు పాలకమండలి సభ్యులు, ఉభయ దాతలు, ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, ఆలయ ముఖ్య అర్చక స్వామి శశి స్వామి పెద్ద ఎత్తున భక్తులు తదితరులున్నారు.

## ఫిర్యాదులు స్వీకరించిన ఏఎస్పి



**నెల్లూరు క్రైమ్, మే 12, ప్రభాతవార్త :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని ఎస్పీ జి కృష్ణ కాంత్ అధికారులను ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు ఏఎస్పీ సిహెచ్ సౌజన్య, ఇతర డీఎస్పీ స్థాయి అధికారులు స్వీకరించి ఫిర్యాదిదారులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 79 ఫిర్యాదులు వచ్చాయి. నెల్లూరు నగరానికి చెందిన వ్యక్తికి, ఫేస్ బుక్ లో లిఖిత శ్రీ అనే మహిళ పరిచయమై ఫోరెక్స్ ట్రేడింగ్ కంపెనీలో డబ్బులు పెడితే అధిక డబ్బు సంపాదించిన నమ్మించి, రూ.10.30 లక్షలు నగదు పెట్టుబడి పెట్టించారని తన నగదు విత్డ్రా చేసుకోవాలని ప్రయత్నించానని, టాక్స్ పే చేస్తే మొత్తం డబ్బులు పొందొచ్చని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, మోసపోయానని విచారించి న్యాయం చేయాలని కోరారు. సంగంకు చెందిన వ్యక్తిని, బుచ్చి పరిధికి చెందిన మహమ్మద్ రఫీ, అతని కుటుంబ సభ్యులు ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి పలుదపాలుగా 6 లక్షల వరకు నగదు తీసుకొని, ఉద్యోగం ఇప్పించకుండా, నగదు తిరిగి ఇవ్వకుండా మోసం చేశారని విచారించి న్యాయం చేయాలని కోరారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ దీళిశ చెంచు రామారావు, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి , ఎస్‌బి – 2 సిఐ శ్రీనివాసరెడ్డి మరియు కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పబ్లిక్ పరీక్షలు



**నెల్లూరు క్రైమ్, మే 12, ప్రభాతవార్త :** సోమవారం నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభమయ్యాయి. తొలి రోజు ద్వితీయ భాష పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని ఆర్ ఐ ఓ టి. వరప్రసాద రావు తెలిపారు. ఆర్ఐఓ 13 కేంద్రాలను సందర్శించగా, డివిఈవో 4, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు 8, ఫ్లైయింగ్, సిట్టింగ్ స్క్వాడ్‌లు 27 కేంద్రాలను సందర్శించారని పేర్కొన్నారు. సోమవారం ఉదయం మొదటి సంవత్సరం పరీక్షకు 6,407 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 6,129 మంది హాజరై 278 మంది గైర్హాజర య్యారని, మధ్యాహ్నం సీనియర్ ఇంటర్ పరీక్షకు 615 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 572 మంది హాజరై 43 మంది గైర్హాజరయ్యారని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని ఆర్ఐఓ తెలిపారు. పరీక్షా కేంద్రాల తనిఖీలలో జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు దీన దయాళ్, వేణుగోపాల్, కొండయ్యలు పాల్గొన్నారు.